




# వైభవంగా మృత్యుంజయ యజ్ఞం



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో బుధవారం విశ్వశాంతి, ధర్మ పరిరక్షణ, లోకక్షేమార్థం మృత్యుంజయ మహాయజ్ఞం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఆధ్యాత్మికతకు ప్రతీకగా, భక్తి భావ సమన్వయంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో యజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని శ్రీ దత్తాత్రేయ స్వామివారితో పాటు జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షాప్‌పై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లోని కళ్లకల్ గ్రామంలో ప్రభాకర్ గౌడ్,కిరాణా షాప్ లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడి నిర్వహించారు. దాడి సమయంలో కిరాణా షాప్‌లో విక్రయిస్తున్న మొత్తం 120.150 లీటర్ల అక్రమ మద్యం ను స్వాధీనం చేసుకున్నారు.



# కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి విమర్శలా..

- దామోదర మెప్పు కోసం కాంగ్రెస్ నాయకుల ఆరాటం
- బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు రేవంత్ రిబ్బన్లు కట్ చేస్తున్నది వాస్తవం కాదా
- రేవంత్ రెడ్డి కి కటింగ్ మాస్టర్ బిరుదు సరైనదే
- అలయ్ బలయ్ సక్సెస్ పట్ల కాంగ్రెస్ నాయకుల అక్కసు

దామోదర రాజనర్సింహ మెప్పు కోసం కాంగ్రెస్ నాయకుల ఆరాట పడుతూ స్థాయిని మరిచి విమర్శిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఫైర్ అయ్యారు. బుధవారం అందోలులో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల పత్రికా సమావేశానికి కౌంటర్ గా పత్రికా సమావేశం నిర్వహించి విమర్శనాస్త్రాలు సంధించారు. లోకల్ చంటి క్రాంతి కిరణ్ అలయ్ బలయ్ కార్యక్రమం విజయవంతం కావడాన్ని జీర్ణించు కోలేని కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఉన్న మాటలు మాట్లాడితే ఉలిక్కి పడుతున్న కాంగ్రెస్ నాయకులు నిజం మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు పై విమర్శలు చేయడం మీ స్థాయిని మరచి మాట్లాడటమే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది బరాబర్ కెసిఆర్, హరీష్ రావు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే అందోల్ నియోజక వర్గం అభివృద్ధి జరిగింది.



# శ్రీకర్ సీడ్స్ తో అధిక దిగుబడులు



ఎకరానికి 35 క్వింటాళ్ల ధాన్యం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 8** శ్రీకర్ సీడ్స్ లో వసంత రకం తో అధిక దిగుబడులు వస్తాయని శ్రీకర్ సీడ్స్ జిల్లా సేల్స్ ఆఫీసర్ మహేందర్ రైతులకు సూచించారు. బుధవారం మహదేవ్ ట్రేడర్స్ యజమాని జై గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులోని గ్రామానికి చెందిన కుర్మ బీరప్ప వ్యవసాయ క్షేత్రంలో శ్రీకర్ సీడ్స్ వారి వసంత దొడ్డు రకం విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా సేల్స్ ఆఫీసర్ మహేందర్,మహదేవ ట్రేడర్స్ ప్రొప్రైటర్ జై గోపాల్ గౌడ్ మాట్లాడుతూ శ్రీకర్ సీడ్స్ వారి వసంత విత్తనాలతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని పొందవచ్చు అన్నారు కౌడిపల్లి మండల వ్యాప్తంగా 200 ఎకరాలలో వసంత సీడ్స్ రకం వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు విత్తనాలను కంపెనీ ముందుగానే విత్తన శుద్ధి చేస్తుంది కనుక ఎలాంటి రోగ పీడ దరిచేరదని అన్నారు ప్రస్తుతం ఇతర రకం వరి పైరులో మెడ విరుపు,కంకినలుపు అధికంగా వస్తున్నాయని ప్రస్తుత వసంత రకం పంటలో ఎలాంటి రోగాల పాడిన పడలేదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ సీడ్స్ ఆర్ ఎం భరత్, శ్రీనివాస్ రెడ్డి, రైతులు బోయిని విట్టల్ సత్య గౌడ్ మైబు ,పోచయ్య, యాదుల్, దర్జీ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలు వాడాలి.

దాక్టర్ సుశీల

క్షేత్రస్థాయిలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పంటల పరిశీలన.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలో ని గ్రామాలలో ప్రొఫెసర్ జయ శంకర్ విశ్వ విద్యాలయం రాజేంద్ర నగర్ నుండి డా సుశీల వారు వచ్చి నాణ్యమైన విత్తనం క్షేత్రను బుధవారం సందర్శించారు. కే ఎన్ ఎం 1638, వరి మరియు కంది లో డబ్బు ఆర్ జీ 97 రకాల రైతు వారి క్షేత్రాలను పర్యవేక్షించి, రైతల యొక్క అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విత్తనత్పత్తి చేసి మిగతా రైతులకు అందచేయాలనీ తెలిపారు. రైతులు ఈ యొక్క నాణ్యమైన విత్తనం అందచేసిన వ్యవసాయ విశ్వ విద్యాలయం వారికీ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి గణేష్ ,విస్తరణ అధికారి కె ప్రేమ్ రాజ్, పి ఏ సి యస్ ప్రభాకర్, ఐ కె పి, సి ఇ ఓ విజయ్ రాజ్, మాచెపల్లి మొహమ్మద్ రషీద్. తలారి వసంత్. సిద్ధు,నర్సింహా గౌడ్, అలీమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మృత్యుంజయ యజ్ఞం

- పూజలకు హాజరైన జిల్లా ఎస్పీ
- భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి



జహీరాబాద్, అక్టోబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో బుధవారం విశ్వశాంతి, ధర్మ పరిరక్షణ, లోకక్షేమార్థం మృత్యుంజయ మహాయజ్ఞం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆధ్యాత్మికతకు ప్రతీకగా, భక్తి భావ సమన్వయంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో యజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని శ్రీ దత్తాత్రేయ స్వామివారితో పాటు జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన ఈ మహాయజ్ఞం మధ్యాహ్నం వరకు సాగి, పూర్ణాహుతితో సమాప్తి చెందింది. అనంతరం పీఠాధిపతులు భక్తులకు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆశ్రమానికి విచ్చేసి జ్యోతిర్లింగాలకు మహా రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి వారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆశ్రమ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, స్థానిక ఎస్సై క్రాంతికుమార్ పాటిల్, వేదపాఠశాల విద్యార్థులు, భక్తులు, ప్రాంతీయ ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొన్నారు. యజ్ఞ ప్రాంగణమంతా ఓం త్రయంబకం యజామహే. మంత్రోచ్చారణలతో మార్మోగింది.

## ఈ ఎన్నికల్లో 12 ఎంపీటీసీలు,24 సర్పంచ్లు,1 జడ్పిటిసి గెలవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తవడం ఖాయం.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** 24నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసయనుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో మల్లెపల్లి మాజీ సర్పంచ్ శివలీల జగదీశ్వర్లు కాంగ్రెస్ పార్టీని వీడి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. పంచాయితీ, ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలన్నారు. మాజి సర్పంచ్ శివలీల జగదీశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అభివృద్ధి లేదని, గ్రూపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే నాయకులకు గుర్తింపులేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపైనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇమడ లేక బీఆర్ఎస్ లో చేరినాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మెన్ పట్నం మానిక్యం, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, పాండురంగం, గోవర్ధన్రెడ్డి, డాక్టర్ శ్రీహరి, రాందాస్, నగేష్, మల్లేశం, ఫహీం, నర్సింలు, ప్రేమానందం, మల్ల గౌడ్, రామ గౌడ్, తోగర్పల్లి గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ లేలాండ్ వ్యాన్ వెనుక నుండి ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలు



**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 08:** ముందు వెళ్తున్న వాహనాన్ని ముందు వెళ్తున్న ఆటోను వెనుక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద జరిగింది. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రీలు ఫకీర్ రాజు, నింగోల లచ్చయ్య, టేక్మాల్ రాజు, చింతల బాలయ్య లు మండలంలోని రాంపూర్ గ్రామంలో సెంట్రింగ్ పనులు పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామానికి ఆటోలో వస్తుండగా హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద వెనుక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాల య్యాయి.108 సాయంతో చికిత్స నిమిత్తం వీరిని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షాప్‌పై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



మద్యం స్వాధీనం...

మనోహరాబాద్, అక్టోబర్ 08 ( ప్రజా జ్యోతి ) మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్ళకల్ గ్రామంలో ప్రభాకర్ గౌడ్,కిరాణా షాప్ లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడి నిర్వహించారు. దాడి సమయంలో కిరాణా షాప్‌లో విక్రయిస్తున్న మొత్తం 120.150 లీటర్ల అక్రమ మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మద్యం మరియు నిందితుడిని మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారు మాట్లాడుతూ ు జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి విమర్శలా..

-దామోదర మెప్పు కోసం కాంగ్రెస్ నాయకుల ఆరాటం

-బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు రెంవంత్ రిబ్బన్లు కట్ చేస్తున్నది వాస్తవం కాదా

-రేవంత్ రెడ్డి కి కటింగ్ మాస్టర్ బిరుదు సరైనదే

-అలయ్ బలయ్ సక్సెస్ పట్ల కాంగ్రెస్ నాయకుల అక్కసు

-హరీష్ అన్న పై అవాకులు పేలితే ఊరుకునేది లేదు

-ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ నాయకులు ఫైర్



**అందోలు, అక్టోబర్08 (ప్రజా జ్యోతి):** దామోదర రాజనర్సింహ మెప్పు కోసం కాంగ్రెస్ నాయకుల ఆరాట పడుతూ స్థాయిని మరిచి విమర్శిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఫైర్ అయ్యారు. బుధవారం అందోలులో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల పత్రికా సమావేశానికి కౌంటర్ గా పత్రికా సమావేశం నిర్వహించి విమర్శనాస్త్రాలు సంధించారు. లోకల్ చంటి క్రాంతి కిరణ్ అలయ్ బలయ్ కార్యక్రమం విజయవంతం కావడాన్ని జీర్ణించు కొలేని కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మిట్ పెట్టి విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఉన్న మాటలు మాట్లాడితే ఉలిక్కి పడుతున్న కాంగ్రెస్ నాయకులు నిజం మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు పై విమర్శలు చేయడం మీ స్థాయిని మరచి మాట్లాడటమే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది బరాబర్ కెసిఅర్, హారిష్ రావు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే అందోల్ నియోజక వర్గం అభివృద్ధి జరిగింది. గడచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గత ప్రభుత్వము చేసిన అభివృద్ధి పనులకే సీఎం రేవంత్ రెడ్డి రిబ్బన్లు కట్ చేస్తూ కటింగ్ మాస్టరుగా మారారన్నారు. అందోలు నియోజక వర్గంలో ఇపుడు జరుగుతున్న అభివృద్ధి పనులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరీ చేసినవి కావా? మేము మాట్లుడుతుంది ప్రభుత్వం మీద వ్యవస్త మీద ప్రతిపక్ష పార్టిగా ప్రశ్నిస్తాము వ్యక్తిగతంగా విమర్శించము. కానీ మీరు కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరచి వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకోము. మీరు మీ నాయకులు మంత్రి దామోదర మెప్పు కోసం హరీష్ రావుని క్రాంతి కిరణ్ ని విమర్శించడం సరిఅయిన పద్దతి కాదన్నారు. నోటి దురుసు మాటలు మాట్లాడితే చూస్తు ఉరుకోమన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి, నారాయణ ముదిరాజ్, మాజీ ఎఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపిపి చెంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బి.వీరప్ప, మాచర్ల విజయ్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పైతర సాయి, కుమార్, లింగా గౌడ్, చాపల వెంకటేశం, రవి కుమార్, పేంద గోపాల్, రవి నాయక్, రొయ్యల సత్యం, డి.దుర్గయ్య, రొయ్యల శేఖర్, వెంకట్ గౌడ్, నారాయణ, జే. విజయ్ కుమార్, ఇమ్రాన్ ఖాన్, సాయి కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.ల

## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి

### కోరుట్ల లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**కోరుట్ల :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పైన దాడి చేసిన లాయర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కుల వివక్ష కొనసాగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి పెద్ద హోదాలో ఉన్న దళిత ఉన్నంత వ్యక్తులకు ఎక్కడో ప్రాంతంలో అవమానం జరుగుతుందని అన్నారు.

## ఇండ్ల దగ్గరికే లాకర్లు.. ఆరమ్ నుంచి కొత్త సర్వీస్.

**హైదరాబాద్ :** ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ల సంస్థ ఆరమ్ హైదరాబాద్లో ప్రవేశించింది. 24 గంటలూ అందుబాటులో ఉండే టెక్ ఎనేబుల్డ్ బ్యాంకు లాకర్ సేవలను సత్వ మాగ్నస్, అపర్ణ సరోవర్ గ్రాండ్ గేటెడ్ కమ్యూనిటీల్లో అందిస్తోంది. స్విస్ తరహా భద్రత, 24 గంటల్లో ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోగల సౌకర్యంతో ఖరీదైన ఇండ్లకు ఈ సదుపాయాన్ని అందిస్తున్నామని ఆరమ్ ప్రకటించింది. 2026 నాటికి 50 ప్రీమియం కమ్యూనిటీల్లో 10వేల లాకర్లను అమర్చుతామని తెలిపింది. ఇది వరకే బెంగళూరు, విశాఖపట్నంలో వేలాది లాకర్లను అమర్చామని ప్రకటించింది. ప్రతి లాకర్కు రూ. కోటి వరకు బీమా ఉంటుంది. విలువైన వస్తువులు తీసుకోవడానికి ప్రైవేటు లాంజ్కు వెళ్లవచ్చు. యాప్ ఆధారిత యాక్సెస్ ఉంటుందని ఆరమ్ సీఈఓ విజయ్ అరిశెట్టి తెలిపారు. ఈ ఏడాది చివరకు ఐదు వేల లాకర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. లాకర్లకు అద్దె రూ.25 వేల వరకు ఉంటుందని చెప్పారు.

## పోషణ అభియాన్ లో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన సూపర్వైజర్ వసుమతి



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 08:** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామంలోని కొత్త కాలనీలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే పరిశుభ్రత పై సూపర్వైజర్ వసుమతి,రజిత కలిసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ వసుమతి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి అంటే చేతులను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిల్లలకు, అంగన్వాడి టీచర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**వనపర్తి :** ఎన్నికల నగారా మోగించిన  నిరంజనుడు.బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొందపెట్టడం ఖాయం.వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు.మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఎన్నికల నగారా మోగించి పాటగడ్డ(20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని,అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా  మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ,మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000,రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు,వృద్ధుల ఫించన్ల ద్వారా 44000,వికలాంగుల ఫించన్ల ద్వారా 44000,కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.